ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
శనివారం 4 అక్టోబర్ 2025

# రాజకీయాలకు అతీతంగా పండుగలు





**ప్రజావినికిడి,(అంబర్ పేట్) :** రాజకీయాలకు అతీతంగా అంబర్ పేట్ నియోజక వర్గంలో పండుగలను జరుపుకోవడం జరుగుతుందని అంబర్ పెట్ దేవస్థాన సేవా సమితి గౌరవ సలహాదారు దుర్గా ప్రసాద్ రెడ్డి అన్నారు. అంబర్ పెట్ దేవస్థాన సేవా సమితి ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ ప్లే గ్రౌండ్ లో రావణ దహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానిక ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్,హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మాజీ ఎంపీ హనుమంత్ రావ్, స్థానికి కార్పోరేటర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగించి గ్రౌండ్ కు తీసుకవచ్చారు. సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ హనుమంత్ రావును సన్మానించారు. రావణ దహన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఒకరినొకరూ అలై బలై చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అంబర్ పేట్ దేవస్థాన సమితి అధ్యక్షులు వై.శంకర్ గౌడ్,ఉపాధ్యక్షులు రంగంపల్లి రాజు, జాయింట్ సెక్రటరీ చెంగలి సుధాకర్, జనరల్ సెక్రటరీ బింది మల్లకార్జున్, కోశాధికారి గడ్డం శ్రీధర్, ఆర్గనైజర్ దోమకొండ కిషోర్ తదితర దేవస్థాన సభ్యులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా దుర్గామాత అమ్మవారి శోభయాత్ర

## అమ్మవారి శోభయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..





**ప్రజావినికిడి,(నందిగామ):** షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండలంలోని శ్రీనివాసులగూడ అలాగే వీర్లపల్లి గ్రామాల్లో అమ్మవారి శోభయాత్రలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ, నవరాత్రులలో అమ్మవారిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించుకున్న తరుణంలో అమ్మవారి ఆశీస్సులు సకలజనులపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మామిడిపల్లి మాజీ ఎంపిటిసి కాట్న మాధవి రవీందర్,మాజీ సర్పంచ్ చంద్ర రెడ్డి,శ్రీనివాసులుగూడ నాయకులు కుమ్మరి క్రిష్ణయ్య,శ్రీనివాస్ రెడ్డి,రామ్ రెడ్డి,రవీందర్ రెడ్డి,గోపాల్ రెడ్డి,రాజేందర్ రెడ్డి,జగత్ రెడ్డి,కుమ్మరి కిష్టయ్య,మాజీ వార్డ్ మెంబర్స్ కుమ్మరి సత్తమ్మ సత్తయ్య,వడ్ల పల్లవి మల్లేష్,వీర్లపల్లి భవాని మాత కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


# పాలాస్తీనాకు మద్దతుగా రాష్ట్ర వ్యాప్త నిరసనలు విజయవంతం




**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్) :**

నేడు ప్రపంచ కార్మిక సంఘాల సమాఖ్య 80వ వార్షికోత్సవం సందర్భంగా అక్టోబర్ 3 నుండి 5 వరకు జరుగుతున్న సభ ఇచ్చిన పిలుపును ప్రపంచ వ్యాపితంగా నిరసన కార్యక్రమాలు చేయాలన్న పిలుపులో భాగంగా, హైదరాబాదులోని నారాయణగూడ ఫ్లైఓవర్ కింద కేంద్ర కార్మిక సంఘాలు ఏఐటియుసి, సిఐటియు, ఎఐయుటియుసి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్ హాజరై మాట్లాడుతూ,మోడీ భారతదేశంలో కార్మిక వ్యతిరేక విధానాలను ఏ విధంగా అవలంబిస్తున్నాడో, పాలస్తీనా పై అమెరికా అండదండలతో ఇజ్రాయిల్ దేశం దురాగతాలు, రోజురోజుకు పెరుగుతూ కార్మిక వర్గాన్ని, ప్రజలను, బానిసలుగా మార్చుతూ అనేక వేధింపులకు, ఇబ్బందులకు గురిచేయడాన్ని ఆయన ఖండించారు. పాలస్తీనాలోని గాజా నగరాన్ని స్వాధీనం చేసుకుని పౌరుల ప్రాథమిక హక్కులను కాలరాస్తూ,ప్రజలను కట్టు బానిసలుగా మారుస్తున్న సందర్భం మరి దారుణంగా ఉన్నదని ఆయన వాపోయారు. అమెరికా,ఇజ్రాయిల్ సేనలు ఇప్పటికే రెండు లక్షల 65 వేల మందిని క్రూరంగా హింసించి చంపేశారు. అదేవిధంగా లక్షా 50వేల మందిని ఇజ్రాయిల్,అమెరికా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రజాస్వామ్యవాదులను లక్షా 50వేల మందిని కాళ్లు చేతులు విరగొట్టి క్షతగాత్రులు చేసి,ఏ పని చేయకుండా చేసినటువంటి ఇజ్రాయిల్,అమెరికా సైన్యాల విధానాన్ని కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకించాయి, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ, పాలస్తీన విషయంలో ప్రపంచ కార్మిక సంఘాల సమైక్య డబ్ల్యూఎఫ్‌టియుకి సంఘీభావం తెలుపుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజాస్వామ్యవాదులు కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేసి అమెరికా,ఇజ్రాయిల్ దేశాల ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. ఎఐయుటియుసి నాయకులు మాట్లాడుతు ఇది డబ్ల్యూఎఫ్‌టియు 134 దేశాలలో చేస్తున్నసేవలకు గుర్తింపునిస్తుందని భరత్ తెలిపారు. ఉగ్రవాద చర్యలను అమెరికా,ఇజ్రాయిల్ సైనిక చర్యలను నిలిపివేసి బెస్ట్ బ్యాంకు నుంచి సైనిక బలగాలను వెంటనే విడనాడాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏఐటియుసి సీనియర్ నాయకులు వి.ఎస్.బోస్, ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు యం.డి.యూసుఫ్, ఏఐటియుసి రాష్ట్ర ఉపప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహ్మా, ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శులు బి.వెంకటేశం, ఎన్.కరుణకుమారి, ఏఐటియుసి నాయకులు ఉమర్‌ఖాన్,లతిఫ్, ఇంద్రసేనా, ఎస్.రాజమౌళి, సిఐటియు నాయకులు జె.వెంకటేష్, ఈశ్వరరావు, ఎం.ఎన్.రెడ్డి, పాలడుగు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**ప్రజావినికిడి, (పరిగి):** వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే దసరా పండుగ సందర్భంగా కొడంగల్ లోని ముఖ్యమంత్రి నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలపడం జరిగిందని పరిగి ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి తెలిపారు.

# కొమరం భీమ్ జిల్లా డీఎస్సీడివో గా సత్య జీత్ మండల్..

## కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపిన మినిస్టీరియల్ స్టాప్ అసోసియేషన్...

**సూపరింటెండెంట్ కేడర్ కు డిఎస్ సి డి ఓ (ఎఫ్ఎసి) బాధ్యతలు అప్పగించడం అభినందనీయం..- ఉప్పు సత్యనారాయణ..**





**ప్రజావినికిడి,(కొమరం భీమ్): అక్టోబర్ 3,** షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కొమరం భీమ్ జిల్లా డీఎస్సీడిఒ గా సత్యజీత్ మండల్ ను నియమితులయ్యారు. ఈ మేరకు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. కొమరం భీమ్ జిల్లా ఎస్సీ కార్పొరేషన్ లో ఏఈఓ గా పనిచేస్తున్న సత్యజిత్ మండల్ కు డి ఎస్ సి డి ఓ (ఎఫ్ఎసి) బాధ్యతలను అప్పగించారు. ఇదిలా ఉండగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆదిలాబాద్ జిల్లా కార్యాలయంలో 2011లో జూనియర్ అసిస్టెంట్ గా కొలువులోకి వచ్చిన సత్యజీత్ మండల్ 2016లో కొత్త జిల్లాల ఏర్పాటులో భాగంగా కొత్తగా ఏర్పడిన కొమరం భీం జిల్లాలో జూనియర్ అసిస్టెంట్ గా జాయిన్ కావడం జరిగింది. అదే జిల్లాలో 2017లో సీనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి పొందారు. 2024 లో సూపరింటెండెంట్ గా పదోన్నతి పొంది అదే కేడర్ లో జిల్లా ఎస్సీ కార్పొరేషన్ లో ఏఈఓ గా సత్యజీత్ మండల్ పనిచేస్తున్నారు. మొన్నటి వరకు డి ఎస్ సి డి ఓ గా పనిచేసిన సజీవన్ పదవీ విరమణ చేయడంతో సత్యజిత్ మండల్ కు డి ఎస్ సిడి ఓ గా (ఎఫ్ ఎ సి) బాధ్యతలు అప్పగించడం జరిగింది. అయితే



సత్యజీత్ మండల్ కు డిఎస్ సిడి ఓ గా అవకాశం లభించడం శుభసూచకమని, అవకాశాన్ని కల్పించిన ఆ జిల్లా కలెక్టర్ కు తెలంగాణ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మినిస్టీరియల్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ ధన్యవాదాలు తెలిపారు. ఆ జిల్లా కలెక్టర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, అన్ని జిల్లాలలో ఇదే రీతిన సూపరింటెండెంట్ కేడర్ కు ఎఫ్ఎసి బాధ్యతలు అప్పగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గతంలో సూర్యాపేట జిల్లాలో సూపరింటెండెంట్ శ్రీమతి కే.లతకు డిఎస్సిడిఓ బాధ్యతలు ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మినిస్టర్ స్టాప్ అసోసియేషన్ కూడా తమ డిమాండ్లలో సూపరింటెండెంట్ లకు డి ఎస్ డి ఓ (ఎఫ్ఎ సి) బాధ్యతల లో ప్రాధాన్యత పెంచాలని డిమాండ్ చేస్తున్న తరుణంలో,డి ఎస్ సి డి ఓ గా సత్యజిత్ మండల్ కు డి ఎస్ సి డి ఓ గా అవకాశాలు లభించడం అభినందనీయమని ఉప్పు సత్యనారాయణ అన్నారు. ఇది ఇలా ఉండగా సత్యజిత్ మండల్ గౌరవప్రదంగా ఆ జిల్లా కలెక్టర్ ను కలిసిన అనంతరం, కొమరం భీం జిల్లా డి ఎస్ సి డి ఓ కార్యాలయంలో పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ యు.అశోక్, జూనియర్ అసిస్టెంట్ లు టి.మధు, వి.ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# కొందుర్గు దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**కొందుర్గు మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు,మాజీ సర్పంచ్ తనయుడు ఫయుం**

**షాద్ నగర్ మార్కెట్ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్ -కాంగ్రెస్ నేత మహమ్మద్ ఇబ్రహీం..**



**ప్రజావినికిడి,(కొందుర్గు):** రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం హజ్రత్ సయ్యద్ మంజిల్ రహమతుల్లా దర్గాలో ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్ధనలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ,ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని వేడుకున్నారు షాద్ నగర్ నియోజకవర్గ కొందుర్గు మండల ప్రజలు రైతులు సుఖంగా జీవించాలని దర్గాలో ప్రత్యేక ప్రార్ధన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి కాంగ్రెస్ నేత మహమ్మద్ ఇబ్రహీం పులుసు మాజీ సర్పంచ్ జహంగీర్ స్టార్ మొబైల్ ఇసాక్ షాహి యూసుఫ్ ఇస్మాయిల్ మెహరాజ్ మతిన్ హర్షద్ యూనివర్స్ ఐదర్ గోరి లయిక్ హలీం పాల్గొన్నారు.

